క్లుప్తంగా

ధ్యాన్‌చంద్ ఆదర్శప్రాయుడు



వాజేడు: మేజర్ ధ్యాన్‌చంద్ ఆదర్శప్రాయుడని ప్రధానోపాధ్యాయుడు ఇరుప బాలాజి అన్నారు. మండల పరిధిలోని నాగారం పాఠశాలలో గురువారం జాతీయ క్రీడల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి విద్యార్థులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన హాకీ క్రీడకు వన్నె తెచ్చిన విషయాన్ని వివరించారు.

ఖాతాదారులు ఆందోళన చెందవద్దు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఆకుల వారి ఘణపురం కెనరా బ్యాంక్ బ్రాంచ్‌లో గోల్డ్ లోన్, క్రాప్ లోన్ ఖాతాదారులు ఆందోళన చెందవద్దని బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 22న అనారోగ్య కారణాలతో సెలవులో ఉన్నానని తెలిపారు. అలాగే మరికొంత మంది బ్యాంక్ సిబ్బంది కూడా సెలవులో ఉన్నారని, అందువల్ల ఆ రోజు బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులకు ఇబ్బంది కలిగిందని తెలిపారు. ఈ విషయంపై గోల్డ్‌లోన్, క్రాప్ లోన్ ఖాతాదారులు ఆందోళన చెందవద్దని, ఇక నుంచి బ్యాంక్ సేవల యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. ప్రస్తుతం తనఖాలో ఉన్న బంగారాన్ని ఖాతాదారులు విడిపించుకోవచ్చని తెలిపారు. అలాగే రైతులకు సైతం యథావిధిగా క్రాప్‌లోన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

కోతుల దాడిలో ఇద్దరికి గాయాలు





ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రానికి చెందిన గౌని రాంబాబు గురువారం ఇంటి వద్ద పనులు చేస్తుండగా కోతుల దాడి చేయడంతో చేతికి గాయమైంది. అదే విధంగా రెండు రోజుల క్రితం స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో డైలీవేజ్ వర్కర్‌గా పని చేస్తున్న తాడ్వాయి గ్రామానికి చెందిన కొత్తపేట ఉపేందర్ పాఠశాల గదిలో విద్యుత్ వైర్లు సరి చేస్తుండగా కోతులు దాడి చేయడంతో చెవి, తలభాగంలో తీవ్రంగా గాయమైంది. తాడ్వాయి పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేయించుకున్న తర్వాత మెరుగైన వైద్యం కోసం ములుగు సివిల్ ఆస్పత్రికి వెళ్లారు.

గుడిసె నేలమట్టం



వెంటాపురం(కె): మండల పరిధిలోని చిరుతపల్లి గ్రామంలో ఓ గుడిసె ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిని గురువారం నేలమట్టమైంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. చిరుతపల్లికి చెందిన అట్టం కృష్ణమూర్తికి చెందిన గుడిసె గతంలో కురిసిన భారీ వర్షాలకు కుంగిపోయి ఓ పక్కకు ఒరిగింది. ఈ క్రమంలో గురువారం ఉదయం ఒక్కసారిగా కూలిపోయింది. సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ లక్ష్మిరాజయ్య సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుల నుంచి వివరాలు సేకరించారు. ప్రభుత్వం నుంచి సాయం అందేలా నివేదికను ఐటీడీఏ పీఓకు అందజేయనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రి ఫుల్



ఆస్పత్రిలో రోగులు



రక్త పరీక్ష కేంద్రం వద్ద బారులుదీరిన ప్రజలు

- బెడ్లు కాళీగా లేక రోగుల ఇబ్బందులు
- ఒక్కో బెడ్‌కు ఇద్దరు రోగులు

వెంకటాపురం(కె): మండలంలో రోజు రోజుకు జ్వరాల బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతుంది. ప్రతీ రోజు మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు సూమారు 200 మందికి పైగా రోగులు వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారు. దాదాపు ఆస్పత్రిలో 10 నుంచి 15 బెడ్లు ఉన్న రోగులు 25 మందికి పైనే అడ్మిట్టై ఉన్నట్లు సమాచారం. దీంతో ఆస్పత్రిలో జ్వర బాధితులు పెరగడంతో బెడ్స్ కాళీగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో బెడ్‌పై ఇద్దరు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ ఆస్పత్రిలోని రక్త పరీక్ష కేంద్రం వద్ద బాధితులు పెద్ద సంఖ్యలో పరీక్షలు చేయించుకునేందకు గురువారం బారులుదీరారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించకపోవటంతో చెత్తాచెదారం పేరుకుపోయి దోమలకు ఆవాసాలుగా మారాయి. దీంతో ప్రజలు దోమల బారిన పడి రోగాలకు గురవుతున్నారు.



ఒక్క బెడ్‌పై ఇద్దరు జ్వర పీడితులు

కుటీర పరిశ్రమలతో ఆర్థికాభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీకాంత్‌నాయుడు

మంగపేట: మహిళా పొదుపు సంఘాల సభ్యులు మహిళా శక్తి పథకం ద్వారా కుటీర పరిశ్రమలను నెలకొల్పుకుని ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలని ఎంపీడీఓ శ్రీకాంత్ నాయుడు అన్నారు. మండల కేంద్రంలోని జ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో 19వ వార్షిక మహాసభను మండల సమాఖ్య అధ్యక్షురాలు వట్టం కృష్ణవేణి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ హాజరై మాట్లాడారు. మహిళా శక్తి పథకం ద్వారా పాడిగేదెల పెంపకం, పెరటికోళ్ల పెంపకం, ఆహార ఉత్పత్తులు తదితర చిన్న చిన్న కుటీర పరిశ్రమలను నెలకొల్పుకునేందుకు రుణాలు మంజూరు చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఏ అప్పారావు, ఆర్‌ఎం శ్రీనిధి అశోక్, సీసీలు, మండల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలి



గ్రామస్తులతో పోలీసులు

వెంకటాపురం(కె): అసాంఘిక శక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కొప్పుల తిరుపతి రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని కలిపాక, పెంకవాగు గ్రామాల్లో కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోకి ఎవరైన అనుమానిత వ్యక్తులు, అపరిచిత వ్యక్తులు వచ్చినట్లు అయితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వ్యక్తులు వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవి కుమార్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



ఏటూరునాగారం: రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



వెంకటాపురం(కె)లో..

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఘనంగా తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లడుతూ.. తెలుగు వ్యవహారిక బాష దాని అమలు కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు గిడుగు రామ్మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అకడమిక్ ఇన్‌చార్జ్ అమ్మిన శ్రీనివాస రాజు, గజ్జి శ్రీనయ్య, బోదేబోయిన ఆదిలక్ష్మి, సుమన్, సంధ్య, రోహిత్ రెడ్డి, రాంబాబు, గోపాల్ తదితరులు ఉన్నారు.

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో గురువారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.రేణుక మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి తెలుగు బాషకు అందించిన సేవలను కొనియాడారు. అలాగే మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగాధిపతి కె.సంపత్, డి.నవీన్, సిహెచ్ వెంకటయ్య, పి.జ్యోతి, కనీస్ ఫాతిమా, మున్నీ, వంశీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి



ధర్నా చేస్తున్న నాయకులు

గోవిందరావుపేట: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని, పహాణీ నకల్‌పై తీసుకున్న రైతుల రుణాలకు రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం సీపీఎం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతీ రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారన్నారు. ప్రస్తుతం రూ.2లక్షలకంటే ఎక్కువ రుణం ఉంటే మొదటగా బ్యాంకులో డబ్బులు జమ చేయాలని నిబంధన పెట్టి వాటిని రద్దు చేయకుండా దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఏజెన్సీలో పట్టాదారు పాస్ పుస్తకాలు లేకుండా పహాణీ నకల్‌పై అనేక మంది రైతులు రుణాలు తీసుకున్నారని తెలిపారు. తక్షణమే వారికి రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వివిధ రకాల కారణాలతో రుణమాఫీ చేయకుండా కొర్రీలు పెట్టడం సరికాదన్నారు. రుణాలు మాఫీచేయకుంటే పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, మండల కమిటీ సభ్యుడు సోమ మల్లారెడ్డి, గుండు రామస్వామి, గొంది రాజేష్, నాయకులు కట్ల వెంకటేశ్వరరావు, సోలిపురం రాజు, నిమ్మల భిక్షం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వెంకటాపురం(కె): రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని దుర్గమ్మ గుడి సెంటర్‌లో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల గ్రామానికి చెందిన అరుణ్ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో ద్విచక్రవాహనంపై వెళ్తుండగా దుర్గమ్మ గుడి సెంటర్ వద్ద వాహనం గుంటలో పడి అదుపుతప్పటంతో కింద పడి తలకు తీవ్ర గాయాలైయ్యాయని తెలిపారు. దీంతో ఆటోలో వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

గోవిందరావుపేట: రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయన్న సమాచారంతో మండలంలోని ప్రజలందరిని జాగ్రత్తగా ఉండాలని ఎస్సై కమలాకర్ అన్నారు. మండల పరిదిలోని బుస్సాపూర్ గ్రామంలో ఎస్సై గురువారం గ్రామస్తులతో మాట్లాడారు. వర్షాలు కురిసిన సమయంలో వాగులు, కాలువలు, చెరువుల వద్దకు వెళ్లకూడదన్నారు. ముఖ్యంగా యువకులు ఈతకు గాని, చేపలు పట్టుటకు గాని, ముంపు ప్రాంతాల వద్దకు వెళ్లవద్దని సూచించారు. పురాతన ఇళ్లలో ఉండకూడదని ఇంటి గోడలు కూలే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



తుపాకులగూడెంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కన్నాయిగూడెం: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని డాక్టర్ అభినవ్, అమ్మిష అన్నారు. మండలంలోని తుపాకుల గూడెం, దేవాదులలో గ్రామాల్లో వైద్య సిబ్బంది నాలుగు టీమ్‌లుగా ఏర్పడి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుపాకులగూడెం, గుట్టలగంగారం, కొత్తూర్, దేవాదులలో నాలుగు టీమ్‌లు వైద్య శిబిరం ఏర్పాటు చేసి వివిధ జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్య పరీక్షలు చేశామని తెలిపారు. తుపాకులగూడెంలో 37 మందికి పరీక్షలు చేయగా అందులో నలుగురికి మలేరియా పాజిటివ్ వచ్చినట్లు పేర్కొన్నారు. వారికి మందులు పంపిణీ చేసి సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాస్కర్‌రావు, ఏఎన్‌ఎంలు మంజువాణి, సమ్మక్క, ఆశాలు రజిణికుమారి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వాజేడు: సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పేరూరు వైద్యాధికారి రాహిల్ అన్నారు. మండల పరిధిలోని కోరకల్ గ్రామంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. 52 మందిని పరీక్షించి జ్వరాలు, దగ్గు, జలుబు ఉన్న వారికి మందులను అందజేశారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.

మంగపేట: మండలంలోని రమణక్కపేటలో చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి చిన్నపెల్లి యమున ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. జనావాసాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం భాగ్యలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



కన్నాయిగూడెంలో..



వాజేడులో..



మంగపేటలో.

దుర్గమ్మకు బోనాలు



అమ్మవారి ఆలయానికి వెళ్తున్న మహిళలు

మంగపేట: మండల కేంద్రంలో శ్రావణమాసం సందర్భంగా గ్రామాల ప్రజలు గురువారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. బహుజన పూజారుల సేవా సమైఖ్య సంఘం ఆధ్వర్యంలో మంగపేటలోని శివాలయం నుంచి బోరునర్సాపురంలోని కనకదుర్గమ్మ ఆలయానికి శివసత్తులు బోనాలు ఎత్తుకుని డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేసుకుంటు వెళ్లి బోనాలను సమర్పించారు. శివసత్తులు, మహిళలకు అమ్మవారు పూనడంతో పూనకాలతో ఊగిపోయారు. ఆ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ మానుపెలి వేణు, పల్లపు హరీష్, చిప్ప లక్ష్మినారాయణ, ముక్తేశ్వర్‌రావు, సారయ్య, ధనలక్ష్మి, భాగ్యమ్మ, స్వరూప, స్రవంతి, శివసత్తులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు



తీజ్ ఉత్సవాల్లో తండావాసులు

ములుగు: మండలంలోని పత్తిపల్లి, రామయ్యపల్లి, దేవగిరిపట్నం, గ్రామ పంచాయతీ పరిధిలోని కొడిశలకుంటలో తీజ్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులతో తండా కోలాహలంగా మారింది. సాయంత్రం తీజ్ బుట్టలను సమీపంలోని చెరువులలో నిమజ్జనం చేశారు. యువతీ యువకులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. పలువురు గ్రామ పెద్దలు, గ్రామస్తుల మధ్యలో సేవాఘడ్ కిషన్ మహారాజ్ సమక్షంలో దేవతామూర్తులకు నైవేద్యం సమర్పించారు.

క్రీడలతోనే మానసికోల్లాసం



ఆటలు ఆడుతున్న విద్యార్థులతో మాట్లాడుతున్న డీడీ పోచం

కన్నాయిగూడెం: క్రీడలతోనే విద్యార్థులకు మానసికోల్లాసం కలుగుతుందని ఐటీడీఏ డిప్యూటీ డిప్యూటీ డైరెక్టర్ పోచం అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఆటలు ఆడుతున్న విద్యార్థులతో పోచం మాట్లాడారు. చదువుతో పాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ తప్పకుండా అమలు చేయాలన్నారు. మెనూ అమలు చేయడంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దయానంద సాగర్, ఉపాధ్యాయులు, కృష్ణప్రసాద్, రాజు, శ్రీనివాస్, లక్ష్మణ్, అనిల్, నరేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మంగపేట: నేతకాని కులస్తుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేతకాని కుల హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు హైదరాబాద్ వేదికగా నేతకాని కులస్తులకు భవనం ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. విద్య, ఉద్యోగావకాశాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని, సివిల్స్ గ్రూప్స్‌లో ఫ్రీ కోచింగ్ ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కాంతారావు, సంతోష్ పాల్గొన్నారు.

ఒకరిపై కేసు నమోదు

కాటారం: మండల కేంద్రానికి చెందిన పులిచేరు సంపత్ అనే వ్యక్తిని బెదిరించి, దాడిచేసి, భయాందోళనలకు గురి చేసిన గంట శ్రావణ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఐదు రోజుల క్రితం కాటారంలో జరిగిన పెళ్లి భరత్‌లో గొడవను మనసులో పెట్టుకొని శ్రావణ్ దాడికి పాల్పడినట్లు సంపత్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు విచారణ చేసి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుడిని రిమాండ్ చేసి కోర్టు ఆదేశాల మేరకు పరకాల జైలుకు తరలించినట్లు వివరించారు.

సభ్యత్వ నమోదు చేపట్టాలి



ఎస్ఎస్ తాడ్వాయి: నినాదాలు చేస్తున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి: సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కార్యకర్తలు, నాయకులు చేపట్టి విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి తళ్లపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కీలకమని అన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల రాంబాబు, మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ ద్యాగల సలేందర్, జిల్లా నాయకులు కొర్నిబెల్లి సేనాపతి, జంగ హన్మంత రెడ్డి, సురేందర్, సుభాష్ గౌడ్, గడ్డం వెంకటేశ్వర్లు, వెంకట్రామ్, భూక్యా శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

ములుగు రూరల్: జిల్లాలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని సభ్యత్వ నమోదు మండల ఇన్‌చార్జ్ ఏనుగుల రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గాదం కుమార్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవింద్రాచారి, రాజ్‌కుమార్, రవిరెడ్డి, నాగరాజు, నగరపు రమేష్, మహేందర్, విజేందర్, శ్రీహరి, రవిందర్‌రావు, పాపిరెడ్డి, రవి, సారన్న, రాకేష్, మహేష్ పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల క్రిష్ణాకర్‌రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పాలంపేటలో జరిగిన కార్యకర్తల సమావేశానికి మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేశ్ అధ్యక్షత వహించగా ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు విజయవంతం అయ్యేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులు కారుపోతుల యాదగిరి, రెడ్డి శ్రీనివాస్, పత్తి నాగేశ్వర్‌రావు, సురేష్, విక్రమ్, వీరస్వామి, రవి, కుమారస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండల పరధిలోని పస్రా గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజరాజు ఆధ్వర్యంలో గురువారం పీఎస్ఆర్ గార్డెన్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్ర చారిలు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు కో కన్వీనర్లు వైదుగుల తిరుపతి, చెవుగాని స్వప్న, జిల్లా కార్యదర్శులు సురేష్, సుదాకర్ రెడ్డి పార్లమెంట్ కో కన్వీనర్ తక్కలపల్లి దేవేందర్ రావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు అంతిరెడ్డి రమాదేవి, శ్రీకాంతాచారి, బాబురావు, వంగ రవి, ధర్మ రాజు, శ్రీనివాస్, పాక సమ్మయ్య, పెంతల బాబు, అశోక్, వేణు, రవిశంకర్, దేవి రెడ్డి, మధు, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత



ఏటూరునాగారం: మండలంలోని చల్పాకకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గడిగే సారయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు గురువారం నాయకులతో కలిసి పరామర్శించి 50 కేజీల బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్, కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, వావిలాల నర్సింగరావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దేవృళ్లపల్లి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఎండీ రియాజ్, జిల్లా యూత్ కార్యదర్శి గౌస్, చల్పాక గ్రామ అధ్యక్షుడు సారయ్య, కర్నె సత్యం, తదితరులు పాల్గొన్నారు.